జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 19 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 5



# క్రిస్టమస్ శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:** క్రిస్టమస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్టమస్ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఉద్యోగులు, సిబ్బందికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు శాంతాక్లాజ్, వేషధారణలతో పాటు నృత్యాలు, పాటలు, సందేశాత్మక ప్రదర్శనలు

మిగతా 2 లో...

- వర్గ పోరులో మండల బిజెపి పార్టీ..!
- సమస్య ముగిసేనా.. కొనసాగేనా...

# కమలం... వికసించేనా..?

2 లో..

"దేశంలో బిజెపి పార్టీ అంతకంతకి విస్తరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బ్రాండ్ తో బిజెపి పార్టీ అన్ని రాష్ట్రాల్లో పైపైకి వెళ్తున్న సందర్భాల్లో చర్ల మండలంలోని కమలం పార్టీలోని అంతర్గత కలహాలతో రానున్న రోజుల్లో మండలంలో "కమలం వికసించేనా" అనే మాదిరిగా ప్రస్తుతం చర్ల మండలంలోని బిజెపి పార్టీలో ఉన్న పరిస్థితులు మండల వాసులకు కళ్ళకు కట్టినట్టు కనపడుతున్నాయి."

● చర్ల, ప్రజాజ్యోతి




# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రభుత్వం

రాజ్యాంగంలోని లొసుగులను వాడుకుంటున్నారు

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జాగృతి జనం బాట

దర్గాలో మౌలిక వసతులు కల్పించాలి

గ్రామపంచాయతీ ఎన్నికలకు, పార్టీలకు సంబంధం ఉండదు

ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2 లో...



# బాల బాలికలు చదువుతోపాటు క్రీడలలో రాణించడానికి వారికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం...

### భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం, డిసెంబర్ 18,ప్రజాజ్యోతి :** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదివే బాల బాలికలు చదువుతోపాటు క్రీడలలో రాణించడానికి వారికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు తన ఛాంబర్ లో

మిగతా 2 లో...

# బిఎస్ఎఫ్ జవాన్ ఆత్మహత్య



**చర్ల , డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని నక్సలైట్ ప్రభావిత ప్రాంతమైన నారాయణ్ పూర్ జిల్లాలో భద్రతా విధుల్లో ఉన్న బిఎస్ ఎఫ్ జవాను ఆత్మహత్య చేసుకున్నాడు. జిల్లాలోని హొరాడి భద్రతా శిబిరంలో ఈ సంఘటన జరిగింది. ఆ జవాను తన సర్వీస్ రైఫిల్ తో తనను తాను కాల్చుకున్నాడు. కాల్పుల శబ్దం శిబిరంలో భయాందోళనలు సృష్టించింది. మరణించిన జవాను ఉత్తరప్రదేశ్ నివాసి సచిన్ కుమార్ గా గుర్తించారు. సమాచారం అందిన వెంటనే, సీనియర్ పోలీసులు బిఎస్ ఎఫ్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని తీసుకుని పోస్ట్ మార్టం

మిగతా 2 లో...

# సుక్మాలో ఎన్ కౌంటర్...

ముగ్గురు మావోయిస్టులు మృతి

మృతి చెందిన వారిలో ఒక మహిళ, ఇద్దరు పురుషులు

మృతి చెందిన మావోయిస్టులపై 12 లక్షల రివార్డ్

ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం

**చర్ల, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలోని గోలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గురువారం గొండిగూడ ఎన్ కౌంటర్ లో 10 లక్షల రివార్డు కలిగి

మిగతా 2 లో...









## క్రిస్టమస్ శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక



(మొదటి పేజీ తరువాయి...)

చేసి అందరినీ అలరించారు. క్రిస్టమస్ పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషం, ప్రేమ, కరుణ, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేసే గొప్ప పండుగ అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్టమస్ పండుగ యొక్క అసలైన సందేశమని తెలిపారు. క్రిస్టమస్ పండుగను క్రైస్తవ సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ ప్రతి ఇంట్లో ప్రేమ, సంతోషం, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, జిల్లా అధికారులు, పాస్టర్లు ప్రభుదాస్, తిమోతి,ఐడీఓసీ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బాల బాలికలు చదువుతోపాటు క్రీడలలో రాణించడానికి వారికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం...

(మొదటి పేజీ తరువాయి...)

ఈనెల 29, 30, 31 తేదీలలో ఏటూరు నగరంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన మెటీరియల్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఈ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుచున్నందున, ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులను వారికి నచ్చిన క్రీడలలో పాల్గొనే విధంగా వారికి ఈ నెల 21వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ అందించి క్రీడలకు సంబంధించిన తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే 248 మంది విద్యార్థినీ విద్యార్థులకు దాదాపు మూడు లక్షల రూపాయల విలువగల సెగ షూస్, నీ క్యాప్స్‌ఆ, స్పోర్ట్స్‌ఆ కిట్ సరఫరా చేయదం జరుగుతుందని అన్నారు.ఈ పోటీలలో పాల్గొనే గిరిజన విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు వారికి నచ్చిన క్రీడలలో శిక్షణ అందించే పి డి, పి ఈ టిలు సెలెక్షన్ ట్రయల్స్‌ఆ లో ప్రతి విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రతిభ పాటవాలు, నైపుణ్యాలు పెంచుకునేలా చేసి వారిని జాతీయస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే స్థాయికి సన్నద్ధం చేయాలని, అందుకు క్రీడా కోచులు, పీఈటీలు విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో సాధన చేయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని అశోక్, స్పోర్ట్స్‌ఆ అధికారి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్ జవాన్ ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి...)

కోసం పంపారు. పోలీసు సూపరింటెండెంట్ రాబిన్సన్ గుడియా ఈ సంఘటనను ధృవీకరించారు. ఆత్మహత్యకు కారణం ఇంకా తెలియలేదని చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో ఎటువంటి బాహ్య దాడి లేదా నక్సలైట్ సంఘటన నిర్ధారించబడలేదు అని ఈ విషయంపై అన్ని కోణాల నుండి దర్యాప్తు జరుగుతోంది అని ఆ సైనికుడు కొంతకాలంగా శిబిరంలోనే ఉన్నాడని వర్గాలు సూచిస్తున్నాయి. ఈ సంఘటన తర్వాత, బి ఎస్ ఎఫ్ అధికారులు అంతర్గత దర్యాప్తు ప్రారంభించారు అని అధికారులు అన్నారు .సైనికుడి కుటుంబానికి సమాచారం అందించారు అని అన్నారు .నక్సలైట్ ఫ్రంట్ లో సైనికుడికి సంబంధించిన ఈ విషాద సంఘటన భద్రతా దళాలను దిగ్భ్రాంతికి గురిచేసింది.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రభుత్వం





**రాజ్యాంగంలోని లొసుగులను వాడుకుంటున్నారు**

**ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జాగృతి జనం బాట**

**దర్గాలో మౌలిక వసతులు కల్పించాలి**

**గ్రామపంచాయతీ ఎన్నికలకు, పార్టీలకు సంబంధం ఉండదు**

**ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**ఇల్లందు, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:** ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ, బిఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇల్లందు మండలంలోని సత్యనారాయణపురంలో గల హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా ను గురువారం కల్వకుంట్ల కవిత దర్శించగా దర్గా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలోని లొసుగులను వాడుకోని ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడం జరుగుతుందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జాగృతి జనం బాట నిర్వహించనున్నట్లు తెలిపారు. దర్గాలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు, పార్టీలకు సంబంధం ఉండదని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాలలో తిరుగుతూ, ప్రతి జిల్లాలో రెండు రోజులు ఉంటూ స్థానిక సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 25న యాత్ర ప్రారంభించడం జరిగిందని, పంచాయతీ ఎన్నికలు రావడం వలన 15 రోజులు యాత్రను నిలిపివేసి, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అయిపోయినందున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తెలంగాణ జాగృతి జనం బాటను తిరిగి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇల్లందులో గల హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా విషయంలో చాలా ఏళ్ల క్రితం ఫారెస్ట్ శాఖ ఇబ్బందులు పెడుతూ ఉంటే తన దృష్టికి రావడంతో వాటిని ఆపడం జరిగిందన్నారు. ఉర్సు ఉత్సవాలకు లక్షలాది భక్తులు రావడం జరుగుతుందని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం సరికాదన్నారు. 8 హెక్టార్ల స్థలంలో గల దర్గాలో హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతికగా రాముని ఆలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు దర్గా విషయంలో అటవీ శాఖ ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో వసతులు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా దర్గాకు మహిళలు అధిక సంఖ్యలో వస్తున్నందున వారికి మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. దర్గాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారిని గెలిపిస్తారని, దానికి మేము ఎక్కువ గెలిచాం.. మేమే ఎక్కువ గెలిచామని గొప్పలు చెప్పుకోవడం సరికాదని హితవు పలికారు. పార్టీ గుర్తులతో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేటర్లు, కౌన్సిలర్స్ ఎన్నికలు పార్టీ బలాబలాలను నిర్దేశిస్తాయని గుర్తు చేశారు. గ్రామాలలో సర్పంచులు లేకనే గ్రామాల అభివృద్ధి కుంట పడుతుందని ప్రభుత్వం గతంలో చెప్పడం జరిగిందని, ఇప్పుడు సర్పంచ్ ఎన్నికలు పూర్తయినందుల గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించడం జరిగిందని, ప్రధానంగా మహిళలకు ఉపయోగపడే పథకాలను మరిచిపోవటం ఏమిటని ప్రశ్నించారు. పెన్షన్లు పెంచడం లేదని, అర్హులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్ళటం ఏమిటని, ఒకవేళ వేరే పార్టీలోకి వెళ్లాలనుకునే వారు వారి పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి బాధ్యులు, దర్గా సభ్యులు పాల్గొన్నారు.

## సుక్మలో ఎన్ కౌంటర్...

(మొదటి పేజీ తరువాయి...)

ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు .సుక్మా జిల్లాలోని గోలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గొండిగూడ అటవీ–కొండ ప్రాంతంలో గురువారం భద్రతా దళాలకు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు లో ఒక మహిళతో సహా మొత్తం ముగ్గురు మావోయిస్టులు మరణించారు. మృతి చెందిన మావోయిస్టులలో ఇద్దరు పురుష ఏ సి ఏం ర్యాంక్ మావోయిస్టులు వారికీ ఒక్కొక్కరికి 5 లక్షల రివార్డ్ ఉన్నది ఒక మహిళా ఎల్ ఓ ఎస్ సభ్యురాలుకు 2 లక్షల రివార్డు ఉన్నది. ఎన్ కౌంటర్ స్థలం నుండి 9ఏం ఏం సర్వీస్ పిస్టల్, 12 బోర్ మరియు భార్మర్ గన్, బి జి ఎల్ సెల్స్, టిఫిన్ బాంబుతో పాటు భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు నక్సల్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులందరూ కొంటా /కిస్తారామ్ ఏరియా కమిటీ కింద చురుకుగా ఉన్నారు అని అనేక తీవ్రమైన నక్సల్ సంఘటనలలో పాల్గొన్నారు అని విశ్వసనీయ సమాచారం ఆధారంగా, డిఆర్ జి బృందం సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిందని, గురువారం ఉదయం నుండి అడపాదడపా ఎదురుకాల్పులు జరిగాయని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కిరణ్ చవాన్ తెలిపారు.కిస్టారం ఏరియా కమిటీకి చెందిన ముగ్గురు నక్సలైట్లు మృతిచెందగా వారి వివరాలు మద్వి జోగా అలియాస్ మున్నా అలియాస్ జగత్, ఏ సి ఏం ఎం కిస్టారం ఏరియా కమిటీ , సోధి బండి ఏ సి ఏం కిస్టారం ఏరియా కమిటీ, నుప్పో బజ్ని ఎల్ ఓ ఎస్ కిస్టారం ఏరియా కమిటీ మహిళా నక్సలైట్ గా గుర్తించారు అని అధికారులు తెలియచేసారు . ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నది అని అధికారులు అన్నారు .2025 సంవత్సరంలో భద్రతా దళాల ఉమ్మడి కార్యకలాపాల ఫలితంగా, ఇప్పటివరకు కేంద్ర కమిటీ సభ్యులు, డి కె ఎస్ జెడ్ సి సభ్యులు పీ ఎల్ జి ఏ కేడర్ లతో సహా మొత్తం 255 మంది మావోయిస్టులు మృతి చెందారని ఇది మావోయిస్టు నెట్ వర్క్ బలహీనతను చూపిస్తుందని బస్తర్ రేంజ్ ఐ జి పీ శ్రీ సుందర్ రాజ్ పట్టలింగం అన్నారు. “బస్తర్ లో మావోయిజం చివరి శ్వాస తీసుకుంటోంది అని క్రియాశీల మావోయిస్టులందరూ హింసను విడిచిపెట్టి, ప్రభుత్వ లొంగుబాటు పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు .

## "కమలం... వికసించేనా"...?

**చర్ల, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):** దేశంలో బిజెపి పార్టీ అంతకంతకి విస్తరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బ్రాండ్ తో బిజెపి పార్టీ అన్ని రాష్ట్రాల్లో పైపైకి వెళ్తున్న సందర్భాల్లో చర్ల మండలంలోని కమలం పార్టీలోని అంతర్గత కలహాలతో రానున్న రోజుల్లో మండలంలో "కమలం వికసించేనా" అనే మాదిరిగా ప్రస్తుతం చర్ల మండలంలోని బిజెపి పార్టీలో ఉన్న పరిస్థితులు మండల వాసులకు కళ్ళకు కట్టినట్టు కనపడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలతో అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామీణ పేద వర్గాలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత, డిజిటల్ ఇండియా వంటి రంగాలలో ప్రయోజనాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించి వాటిని అమలు చేసే కార్యక్రమాలలో భాగంగా డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, బేటీ బచావో బేటి పడావో, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇలా చెప్పుకుంటూ పోతే చాలా పథకాలను దేశమంతటా అమలు చేస్తూ దేశమంతటా బిజెపి పార్టీ తమదైన ముద్రను వేస్తున్నది .కానీ చర్ల మండలంలో దానికి భిన్నంగా పరిస్థితులు ఏర్పడుతున్నాయి మండల బిజెపి పార్టీని మండల అధ్యక్షుడు నూప రమేష్ బిజెపి కార్యక్రమాలతో పార్టీని పటిష్టం చేయాలి అన్న ఉద్దేశంతో ప్రతి ఒక్క కార్యక్రమాన్ని చేసుకుంటూ ముందుకు పోతున్న సందర్భంగా పార్టీలో ఉన్న వర్గ పోరు బిజెపి పార్టీ యొక్క ఆశలు ఆశయాలపై నీళ్లు జల్లుతున్నాయి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రధాన పార్టీలు అయిన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు గట్టి పోటీని ఇవ్వాల్సిన బిజెపి పార్టీ కలహాలతో రెండుగా విడిపోయి వాటి కారణంగా మండలంలో ఒక్క వార్డు మెంబర్ కూడా గెలవలేని పరిస్థితికి వచ్చినదని మండల వాసులు అనుకుంటున్నారు. ఇన్ని జరుగుతున్నా బిజెపి పార్టీ నాయకులు పార్టీ పెద్దలు చర్ల మండలంలోకి నెలకొన్న సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చూపకపోవడం గమనార్హం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాబోయే ఎంపీటీసీ ,జడ్పీటీసీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఇదే మాదిరిగా వర్గ పోరుని కొనసాగిస్తుందా లేదా పార్టీ పెద్దల జోక్యంతో సమస్యకు చెక్ పెట్టి కలిసికట్టుగా పనిచేసేలా చర్యలు తీసుకుని మండలంలో బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేస్తారా అని ప్రజలు అనుకుంటున్నారు .

# సింగరేణి డే ఏర్పాట్లపై జీఎం పర్సనల్ సమీక్ష



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 18 ప్రజాజ్యోతి:** సింగరేణి ప్రధాన కార్యాలయ లోని జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ కార్యాలయంలో గురువారము నాడు కార్పొరేట్ పరిధిలోని అధికారులతో ఈనెల 23వ సింగరేణి హెడ్ ఆఫీసు లో నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై సింగరేణి లోని వివిధ శాఖల అదికారులతో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి. వి. కిరణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా 23 నాడు కార్పోరేట్ పరిధి లోని డిపార్ట్మెంట్స్ వారు సింగరేణి దినోత్సవ వేడుకల సంధర్భముగా సింగరేణి హెడ్ ఆఫీసు లో నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాటు, ఇతర కార్యక్రమాల గురించి డిపార్ట్మెంట్ల వారీగా చర్చించి అంతేకాకుండా సింగరేణి దినోత్సవ కార్యక్రమానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అదే విధముగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, వై.వి.ఎల్. వరప్రసాద్, ఏ. నదేశ్ బాబు, డిజిఎం (ఈ&ఎం) ట్రాన్స్పోర్ట్ బి సీతారాం, డిజిఎం (ఈ& ఎం) వర్క్ షాప్ ఎం.రాజ శేఖర్, కే.నాగరాజు, సిహెచ్ రమేశ్, రమేశ్, సివిల్ డిపార్ట్మెంట్ ఎస్ఈ పి.రాజేంద్రప్రసాద్, సెక్యూరిటీ జూనియర్ ఇన్స్పెక్టర్ డి. నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పి ఏ. ఎస్. వర ప్రసాద రావు సంబంధిత డిపార్ట్మెంట్ ల అధికారులు పాల్గొన్నారు.

## 28 వ తేదీ ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజు చివరి గడువు

**టేకులపల్లి,డిసెంబర్18,ప్రజాజ్యోతి:** ఓపెన్ టెన్త్, ఇంటర్ 2025 –2026 విద్యా సంవత్సరానికి పరీక్ష ఫీజు డిసెంబర్ 28 చివరి తేదీ అని కో– ఆర్డినేటర్ చంద్ర సింగ్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.అడ్మిషన్ పొందినవారందరు పరీక్ష ఫీజు అవకాశం కలదు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు వివరాలకు 8790728271,9032966009 నంబర్లకు సంప్రదించాలని సహాయక కోఆర్డినేటర్,కే. శేషగిరి తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

- విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయండి
- కళాశాల ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్



**కొత్తగూడెం, డిసెంబర్ 18(ప్రజా జ్యోతి ):**కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆధ్వర్యంలో ఈనెల 19, 20 తేదీలలో జిల్లా లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటన లో తెలిపారు.ఈ క్రీడా పోటీలలో జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోటీలలో 8 కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించనున్నారని తెలిపారు. పోటీల ద్వారా విద్యార్థులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, స్నేహభావం, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించబడుతుందని తెలిపారు.మొదటిరోజు పోటీలు ముఖ్య అతిథులచే ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయని, రెండు రోజుల పాటు వివిధ జట్లు వ్యక్తిగత క్రీడా ఈవెంట్లు నిర్వహించనున్నామని తెలిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలను ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## మంత్రిని కలిసిన ఇబ్రహీమ్



**ఇల్లందు, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి గురువారం కొత్తగూడెం వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి యండి. ఇబ్రహీమ్ మా హృదయపూర్వకంగా కలిశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను మంత్రి అభినందించినట్లు ఇబ్రహీమ్ తెలిపారు.

## సర్పంచులను సన్మానించిన మంత్రి







**ఇల్లందు, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో నూతనంగా గెలుపొందిన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను గురువారం కొత్తగూడెంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇల్లందు మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17 మంది సర్పంచులు, లచ్చగూడెం పంచాయతీలో గెలిచిన సర్పంచ్ కూడా మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచులు, ఉపసర్పంచులకు తాను అండగా ఉంటానని, పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన వారికి మీ శీనన్న ఎల్లవేళలా వెన్నంటే ఉంటాడని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచుల గెలుపు కోసం నిరంతరం కృషిచేసిన కాంగ్రెస్ శ్రేణులందరిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, ఆయా పంచాయతీల ఇంచార్జులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలం పంచాయతీ నూతన ప్రజా ప్రతినిధులకు అభినందనలు



**పాల్వంచ (టౌన్),డిసెంబర్ 18(ప్రజా జ్యోతి ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అత్యధిక ఓట్లతో గెలుపొందిన భద్రాచలం మేజర్ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పూనెం కృష్ణ,ఉపసర్పంచ్ రత్నం కవితలతో పాటు వార్డు సభ్యులను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు హృదయపూర్వకంగా అభినందించారు.కొత్తగూడెం విద్యానగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో,పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం వచ్చిన భద్రాచలం పంచాయతీ నూతన కమిటీని కొత్వాల ప్రశంసిస్తూ,ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మి నారాయణ,భద్రాచలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాస్, సరెళ్ళ నరేష్,చింతిర్యాల రవి కుమార్,రత్నం రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించిన 17 పంచాయతీల ప్రజా ప్రతినిధులకు సన్మానం



**పాల్వంచ (టౌన్),డిసెంబర్ 18(ప్రజా జ్యోతి ):**ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్వంచ మండలం నుంచి విజయం సాధించిన 17 మంది సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించారు.కొత్తగూడెం విద్యానగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కొత్తగూడెం,ఇల్లందు,పినపాక, భద్రాచలం,అశ్వారావుపేట నియోజకవర్గాల్లో విజయం సాధించిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వీట్లు పెట్టి అభినందించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ మండలానికి చెందిన కొత్త సూరారం, పాత సూరారం,పాండురంగాపురం తండా,యానంబైలు,కిన్నెరసాని, పుల్లయిగూడెం,లక్ష్మదేవిపల్లి (వి), ఉల్వనూరు,బంజరు, జగన్నాధపురం,చంద్రాలగూడెం, మల్లారం,నారాయణరావుపేట,ఎస్సీ కాలనీ,నాగరం,బసవతారక కాలనీ,తోగ్గూడెం,ఇల్లందులపాడు తండా గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచ్‌లను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు శాసన సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



**కొత్తగూడెం, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

## అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి

- గంజాయి మాఫియా పై ఉక్కు పాదం మోపాలి
- సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన



**భద్రాచలం, డిసెంబర్ 18,ప్రజాజ్యోతి :** అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్య వైఖరి విడనాడాలని, గంజాయి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని భద్రాచలం పట్టణ ప్రశాంతతను కాపాడుకుందాం అని కోరుతూ సిపిఎం, ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. భద్రాచలం పట్టణంలో బుధవారం జరిగిన హత్యాకాండను నిరసిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ భద్రాచలం పట్టణంలో ప్రశాంతత వాతావరణం నెలకొల్పేలా ప్రభుత్వం పోలీసులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి,పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు. ఇంకా వారు మాట్లాడుతూ దక్షిణాయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం భద్రాచలం పట్టణంలో గత 4నెలల కాలంలో రెండు హత్యలు జరగడం, గంజాయి మత్తులో అసాంఘిక శక్తులు ప్రాబల్యం పెరుగుతుండడం దారుణమని అన్నారు. కొద్దిమంది రాజకీయ నేతల అండదండలతో చెలరేగిపోతున్న రౌడీ ముఠాలను అణచివేయడంలో ప్రభుత్వం,పోలీసు శాఖ వైఫల్యం చెందాయని విమర్శించారు. గతంలో భద్రాచలం పట్టణంలో ఎన్నడూ ఈ సంస్కృతి లేదని గత సంవత్సర కాలంగా ఈ రౌడీ మూకలు సంఘ వ్యతిరేక శక్తుల దాడులు పెరుగుతున్నాయని అన్నారు. సిపిఎం ప్రజా ప్రతినిధులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్య లు ఉన్న కాలంలో ఇలాంటి శక్తులకు స్థానం లేకుండా కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఎం బలంగా ఉన్న కాలంలో యువత అభ్యుదయం భావాలవైపు, సన్మార్గంలో నడిచారని నేడు సిపిఎం బలహీనపడుతున్న కాలంలో సంఘ వ్యతిరేక శక్తుల ప్రాబల్యం పెరుగుతుందని అన్నారు. సంఘ వ్యతిరేక శక్తులకు, అరాచక శక్తులకు భద్రాచలం పట్టణంలో స్థానం ఇవ్వవద్దని, భద్రాచలం పట్టణం ప్రశాంతతను కాపాడుకుందాం అని అన్నారు. బుధవారం హత్యకు గురైన సబ్జా రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## వేముల నరేష్ నేతృత్వంలో కాంగ్రెస్ ఘన విజయం

- కొత్తగూడెంలో మంత్రి పొంగులేటి, జారే సమక్షంలో విజయసమావేశం



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 18,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయితీ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. "మేము వేముల రమణ, వేముల నరేష్ వెంటే" అంటూ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చారు.గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ రెండు స్థానాలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి దక్కాయి.ఈ ఘన విజయానికి యువ నాయకుడు వేముల నరేష్ కీలకంగా వ్యవహరించారని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కలిసి కొత్తగూడెంలో విజయసమావేశం ఏర్పాటు చేశారు.ఆ సమావేశంలో అన్నపురెడ్డిపల్లి మండలంలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సన్మానించారు.అలాగే గెలిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వేముల నరేష్ చేసిన కృషి అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.పెద్దిరెడ్డిగూడెం గ్రామం మరోసారి కాంగ్రెస్ కంచుకోటగా నిలిచిందని,ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "శ్రమదానం సమిష్టి భోజనం"కార్యక్రమం





**చర్ల, డిసెంబర్ 18:(ప్రజా జ్యోతి ) :** చర్ల మండలంలో గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశాలప్రకారం చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొయ్యూరు లో "శ్రమ దానం సమిష్టి భోజనం" కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుప్రక్కల శ్రమదానం చేసి శుభ్రపరిచి మొక్కలకు నీటిని అందించారు . అనంతరం అందరు కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో భోజనం చేసారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి ఏం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి ప్రవేశ పెట్టినటువంటి ప్రతినెల మూడోవ గురువారం శ్రమదానం – సమిష్టి భోజనం కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమం ద్వారా అందరూ కలిసికట్టుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుభ్రపరచి మొక్కలు నాటడం, మొక్కలకు నీరు పెట్టడం, సమయం ఉంటే ఉల్లాసంగా ఆటలు ఆడడం, అందరూ కలిసి భోజనం చేయడం ద్వారా అవిశ్రాంతం గా పనిచేస్తున్న సిబ్బంది తిరిగి తమ విధులను సమర్థవంతంగా చేసుకోవచ్చని ఉద్యోగుల మధ్య స్నేహ భావం పెరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో సంతోషంగా పాల్గొన్న వైద్యసిబ్బంది,ఆశ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ హారిక మాట్లాడుతూ ఈ కార్యక్రమం నాలో మా వైద్య సిబ్బందిలో ఎంతో సంతోషాన్ని నింపినది అని అన్నారు . ఈ కార్యక్రమంలో హోమియోపతి డాక్టర్ పూజ, మొబైల్ డాక్టర్ సచిన్, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, కనకదుర్గ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరి బ్రిడ్జి వద్ద గంటకు పైగా భారీ రాస్తారోకో

- రవివర్మ బంధువుల రోదనలతో అట్టుడికిన భద్రాద్రి
- మూడు కి.మీ. మేర నిలిచిపోయిన వాహనాలు
- ఎఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ హామీతో రాస్తారోకో విరమణ



**భద్రాచలం, డిసెంబర్ 18,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో బుధవారం మద్యం దుకాణం వద్ద అకారణంగా హత్యకు గురైన సజ్జ రవివర్మ కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో భద్రాద్రి వీధులు అట్టుడికాయి. బుధవారం రాత్రి నుంచి ఏరియా వైద్యశాల వద్ద మృతదేహాన్ని చూసిన వారు కన్నీరుమున్నీరు అయ్యారు గురువారం ఉదయం భద్రాచలంలోని బ్రిడ్జి రోడ్డులో జాతీయ రహదారిపై ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధువులు, వందలాది మంది రాస్తారోకో నిర్వహించడంతో ఒక్కసారిగా బ్రిడ్జి సెంటర్ మొత్తం నినాదాలతో అట్టుడికింది. రవివర్మకు న్యాయం చేయాలని, నిందితులను కఠిన శిక్ష విధించాలని, మా కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ సుదీర్ఘ సమయం రాస్తారోకో నిర్వహించారు. దీంతో బ్రిడ్జికి ఇరువైపులా రెండు కి.మీ. మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ సమయంలో స్థానిక పోలీసులు వచ్చి నచ్చజెప్పినా వారు శాంతించకపోవడంతో భద్రాచలం ఎఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ స్వయంగా వచ్చి కుటుంబ సభ్యులతో చర్చలు జరిపారు. ఈ సమయంలో ఆయన తగిన విధంగా న్యాయం చేస్తామని నచ్చజెప్పినా వారు వినలేదని ఇక్కడకు జిల్లా ఎస్పీ, కలెక్టర్ వచ్చి మాకు హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీంతో ఎఎస్పీ సంఘటనకు సంబంధించి పూర్తి న్యాయం చేస్తానని, పారదర్శకత విచారణకు హామీ ఇస్తున్నామని , కుటుంబానికి సైతం తగిన సాయం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. దీంతో రవివర్మ కుటుంబ సభ్యులు రాస్తారోకో విరమించారు. అనంతరం అక్కడ నుంచి మళ్లీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సమయంలో క్యాంపు కార్యాలయంకు చేరుకున్న ఎమ్మెల్యే రవివర్మ కుటుంబ సభ్యులతో, బంధువులతో కొద్దిసేపు చర్చలు జరిపారు. రవివర్మ కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని, పట్టణంలో మెయిన్ రోడ్డుపై బెల్టు దుకాణాలు లేకుండా చేసేందుకు ఎక్సైజు పోలీసులకు ఆదేశాలు ఇస్తామని పేర్కొనడంతో వారు అక్కడ నుంచి ఆందోళన విరమించారు. అనంతరం మృతదేహాన్ని అంత్యక్రియల కోసం పాల్వంచకు తీసుకెళ్లారు. అలాగే అంబేద్కర్ సెంటర్లో ఫ్లెక్సీ కట్టి కొద్దిసేపు రవిరవ్మకు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ ఎరుకల నాయకులు, వారి బంధువులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సన్మానం







**టేకులపల్లి,డిసెంబర్18,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం టేకులపల్లి మండలంలోని మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన పలువురు సర్పంచులు, ఉప సర్పంచ్లును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లు గురువారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సంబరాలలో వారందరికీ శుభాకాంక్షలు తెలియజేసి,వారికి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంటుందన్నారు.గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన నూతన సర్పంచ్‌లకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సర్పంచులు గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించే విధంగా పనిచేయాలని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల అభివృద్ధి కోరే ప్రభుత్వం, ప్రజల కోసం అనునిత్యం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారన్నారు. ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గుండెల్లో దాచుకుంటారని వారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం మరిచారు... మృతదేహాన్ని అడ్డుకున్నారు

- చికిత్స పొందుతూ నిండు గర్భిణి మృతి
- మృతదేహం గ్రామంలోకి రావద్దంటూ అడ్డగింత
- మూఢాచారంతో కీడు అంటూ వాదన







**గుండాల. ప్రజా జ్యోతి. 18.** మానవత్వాన్ని మరిచి మనసుల మని విచక్షణ కోల్పోయి మృతదేహాన్ని ఊర్లోకి వస్తే కీడు అంటూ అడ్డగించిన వైనం మండలంలో చోటుచేసుకుంది చికిత్స పొందుతూ మృతి చెందిన ఓ నిండు గర్భిణి మహిళ మృతదేహాన్ని గ్రామంలోకి తీసుకువస్తుండగా గ్రామానికి కీడు అంటూ అడ్డుకోవడంతో ఊర్లోకి వెళ్లకుండానే ఊరి బయట టెంటు వేసుకొని దహన సంస్కారాలు చేసిన వైనం చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గుండాల మండలం లింగగూడెం గ్రామానికి చెందిన బొమ్మెర్ల మహేందర్ భార్య లలిత గుండాల మండల కేంద్రంలోని పిఎసిఎస్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు మహేందర్ భార్య లలిత గర్భిణి కావడంతో నొప్పులు వస్తున్నాడంతో ఇల్లందు తీసుకువెళ్లగా పరిస్థితి బాగాలేక వైద్యులు ఖమ్మం తరలించారు ఖమ్మంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స అందిస్తూ ఉండగా పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని ఆపరేషన్ చేస్తే కానీ ఏం చేయలేం అనడంతో ఆపరేషన్ చేయగా అప్పటికే బిడ్డ మరణించి బ్లీడింగ్ కావడంతో తల్లి కూడా చనిపోయిందని వాపోయారు దీంతో తమ సొంత గ్రామానికి తీసుకెళ్లగా గ్రామంలో తన కుటుంబీకులు జీవన పోరాటం నిమిత్తం అక్కడక్కడ ఉండిపోయారు గ్రామంలో ఇల్లు శిథిలావస్థలో ఉందని వాపోయారు కాగా సొంత గ్రామానికి తీసుకెళ్లి దహన సంస్కారాలు చేయాలనే తీసుకెళ్తుండగా కీడంటూ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అడ్డుకోవడంతో ఊరుబైతే టెంట్ వేసుకొని స్మశాన వాటికలో దహన సంస్కారాలు చేసినట్లు తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ గుండెపోటుతో మృతి

- నివాళులు అర్పించిన అశ్వాపురం సత్యమేవ జయతి ప్రెస్ క్లబ్ సభ్యులు




**అశ్వాపురం, డిసెంబర్ 18,ప్రజాజ్యోతి:** భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జిల్లేపల్లి గోవర్ధన చారి( 50) గుండెపోటుతో మృతి చెందారు. గురువారం తెల్లవారుజామున ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించే క్రమంలో గోవర్ధన చారి కన్నుమూశారు. విషయం తెలుసుకున్న సీనియర్ జర్నలిస్టు ఈనాడు శేఖర్ సార్, అశ్వాపురం సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డి మహేష్, ఉపాధ్యక్షులు తూము సత్యనారాయణ, గద్దల ఏడుకొండలు, బండారు బలరాం, వి 5 రెడ్డి, కె.వి.రెడ్డి దేవేందర్,బచ్చలకూరి వెంకట్ , అన్నెబోయిన సతీష్ తదితరులు గోవర్ధన చారి స్వగృహానికి చేరుకుని నివాళి అర్పించారు. , గోవర్ధన చారి ఆంధ్రప్రభ పత్రిక సీనియర్ విలేఖరిగా పనిచేశారు. అశ్వాపురం మండల వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్న గోవర్ధన చారి హఠాన్మరణం అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రజా సమస్యలపై నిత్యం స్పందించే వ్యక్తిగా పేరు తెచ్చుకున్న గోవర్ధన చారి అకాల మరణంపై మండలంలోని ప్రముఖులు సంతాపం తెలిపారు.

# సింగరేణిలో వెల్ బేబీ షో కార్యక్రమం

**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 18 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం ఏరియా, జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలు–2025 ను పురస్కరించుకొని ఉద్యోగులు వారి కుటుంబ మహిళల కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే కొత్తగూడెం ఏరియా లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పిల్లలకు వెల్ బేబీ షో నిర్వహించారు. గురువారం ఉదయం 9.30 గంటలకు రుద్రంపూర్ డిస్పెంసరి నందు ఒకటి నుండి ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల చిన్నారులకు వెల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహించుటకు ముఖ్య ఉద్దేశం చిన్నారుల యొక్క ఆరోగ్య స్థితిగతులను డాక్టర్ తో చూపించుకొని వారికి తగిన ఆహార అలవాట్లను, పిల్లలు ఏ వయస్సు లో ఎంత బరువు ఉండాలి ఏ ఆహారం తీసుకోవాలి అను వాటిపై తెలుసుకొనుటకు ఈ వెల్ బేబీ షో కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మరియు ముఖ్యంగా చిన్నారులకు చిన్న వయసులో మొబైల్ ఫోన్లను అలవాటు చేయకూడదని తద్వారా వారి యొక్క మానసిక స్థితిపై ప్రభావం చూపి వారు మానసిక పరమైన వ్యాధులకు గురవుతున్నారని ఎక్కువ శాతం పిల్లలు ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ లకు ఎక్కువగా అలవాటు పడుతున్నందున వారికి సెల్ ఫోన్ లను దూరం పెట్టి ఫిజికల్ ఎక్సర్సైజ్ సంబంధించిన ఆటలను ఆడించాలని వెల్ బేబీ షో కార్యక్రమాన్నికి హాజరైన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మంగళవారంన కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం లో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకల నందు బేబీ కింగ్, బేబీ క్వీన్, ప్రిన్స్ – 1, ప్రిన్స్– 2, ప్రిన్సెస్ – 1, ప్రిన్సెస్ – 2 మొత్తం ఆరు (6) బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణితో పాటు లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి ఏజిఎం(పర్సనల్ ) జి. వి మోహన్ రావు, డివై పిఎం జి. హరీష్, సీనియర్ పిఓ మజ్జి మురళీ, సేవా సెక్రెటరీ వై అనిత, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.



# ముగిసిన కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు

- విన్నర్ గా కొత్తగూడెం-కార్పొరేట్ జట్టు







**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 18 – ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం రుద్రంపూర్లో గత 3 రోజులపాటు అనగా నిర్వహించిన కంపెనీ స్థాయి పురుషుల క్రికెట్ పోటీలు గురువారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ ఎంవీ నరసింహారావు, విశిష్ట అతిథిగా జనరల్ మేనేజర్ (పర్సనల్ ) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ లు హాజరై విజేత టిమ్ లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సంధర్భముగా ఇంచార్జ్ జిఎం ఎం.వి. నరసింహారావు మాట్లాడుతూ... 2025–26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కంపెనీ స్థాయి పురుషుల క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీలలో 3 రీజియన్ లలో ఉన్న ఆరు (6) సింగరేణి కంపెనీ క్రికెట్ జట్టు క్రీడాకారులు పాల్గొన్న ఈ క్రికెట్ పోటీలలో క్రీడాకారులు అందరూ అద్భుతమైన క్రీడాస్ఫూర్తితో పాల్గొన్నారు అని, క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. సింగరేణి సంస్థ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నదని, క్రీడలలో పాల్గొనటం వలన శరీరకముగా గానే కాకుండా మానసికం గా కూడా చాలా దృఢం గా ఉంటారని తెలుపుతూ పోటీలలో గెలుపొందిన కొత్తగూడెం & కార్పొరేట్ క్రికెట్ టీం క్రీడాకారులను అభినందించారు. క్రికెట్ పోటీలలో కొత్తగూడెం & కార్పొరేట్ క్రికెట్ టీం విజేతగా నిలువగా, మణుగూరు & ఇల్లందు రన్నర్ గా నిలిచిన టీంలకు ముఖ్య అతిధిగా హాజరైన ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ ఎంవీ నరసింహారావు, విశిష్ట అతిథిగా హాజరైన జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ గార్లు బహుమతులను అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో గెలుపొందిన కొత్తగూడెం అండ్ కార్పొరేట్ క్రికెట్ టీం కోల్ ఇండియా స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనపరిచి క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని కనపరిచిగెలవాల్సిందిగా కోరుకుంటున్నామని, పోరాడి ఓడిన జట్లు భాధపడకుండా, క్రీడా స్ఫూర్తితో మరింత పట్టుదలతో కృషి చేసి వచ్చే ఏడాది లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి గెలుపొందాలని కోరుకుంటున్నామన్నారు.

**మూడవ రోజు ఫైనల్ మ్యాచ్ వివరాలు :** టాస్ గెలిచి కొత్తగూడెం కార్పొరేట్ క్రికెట్ ఫీలింగ్ ఎంచుకొనగా ముందుగా బ్యాటింగ్కు వచ్చిన ఇల్లందు మనుగూరి టీం 20 ఓర్లకు నాలుగు వికెట్లు కోల్పోయి 1505 పరుగులను చేయడం జరిగింది ఈ లక్ష్య చేధానలో కొత్తగూడెం & కార్పొరేట్ టీం 18 ఓవర్ల రెండు బాల్ లో ఆరు వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలవడం జరిగింది మరియు ముఖ్యంగా ఈ యొక్క ఫైనల్ మ్యాచ్లో సాయి రాకేష్, ఫిట్టర్, పీవీకే.5ఇంక్లైన్ అత్యుత్తమ ప్రదర్శన ఘనపరిచి 82 పరుగులతో నాటౌట్ గా ఉండి కొత్తగూడెం & కార్పొరేట్ టీమును విజేతగా నిలపడంలో ఎంతగానో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిఎంతో పాటు జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , ఏజిఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, ఎజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, కొత్తగూడెం ఏరియా ఇన్చార్జి ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర రావు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్&పిసి, ఈ&ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, ఫైనల్ మ్యాచ్లో పాల్గొన్న జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.